అనురాగ కథలు

# సతీష్ చందర్

# చంద్రహాసం



SMILES & SMILES

# చంద్రహాసం

సతీష్ చందర్

అనురాగ కథలు

SMILES & SMILES

స్మైల్స్ అండ్ స్మైల్స్ ప్రచురణ
హైదరాబాద్

**Chandrahasam**
Satish Chandar's Satire

First Impression: 2006

Cover Design: Pammu

©: Author

For Copies:
A.P.College of Journalism,
3-6-712/2/3, Street No: 11,
Himayatnagar,
Hyderabad-500 029.

email: contact@apcj.in

Price: **Rs.200/-**

రసబద్ధమైన హెచ్చరిక:

# కథల కాలం!

కథ లేకుండా కథ రాయాలనుకున్నాను. వెటకారం కాదు. నిజమే. కథ లేకుండా సినిమాలు తియ్యటం లేదూ? రచయితలు మాత్రం ఈ పని ఎందుకు చెయ్యకూడదూ?

కథ లేక పోయినా సినిమా వాళ్ళకి చాలా వుంటాయి. హీరోయిన్ వొంటి మీద వున్న చెమట బొట్టును, మన కళ్ళ దగ్గరగా పెట్టి చూపించేటంత గాజుకళ్ళ కెమెరాలు వాళ్ళ దగ్గర వుంటాయి. ఆమె గుసగుసలాడితే– ముందు దూరంగానూ, ఆ తర్వాత చెవిలోనూ చప్పుడు వినిపిస్తే, చాల దగ్గరయిపోయన భ్రాంతిని మనకి కలిగిస్తారు. అలాంటి పాముచెవుల సౌండ్ సిస్టమ్స్ వచ్చేశాయి.

కాబట్టి– కథా? ఎవడిక్కావాలి– అని చిత్ర దర్శకుడు ప్రకటించెయ్యగలడు.

ఒక్క కలం, తెల్లకాగితం తప్ప వేరే ఏ సాంకేతిక పరిజ్ఞానం లేని ఒకానొక వానాకాలం రచయిత, తన రచనల్ని పత్రిక ద్వారానో, పుస్తకం ద్వారానో అందించే వ్యాపారేత రచయిత, ఇలా కథను తిరస్కరించగలడా?

కలడో, లేడో తర్వాత విషయం. నేనైతే కథను విస్మరించేశాను. ఒక కథా బీజం, ప్రారంభం, ఎత్తుగడ, సంక్షోభం, పట్టు, ముగింపు– వంటి దశలలో తాపీగా పరిణామం చెందే కథా రీతిని కాస్సేపు పక్కన పెట్టేశాను.

బతుకును తీసుకున్నాను. నా ఇష్టం వచ్చిన చోట కత్తిరించి చూశాను. అది బతుకే. బతుకును ఎన్ని ముక్కలు చేసినా బతుకే అవుతుందన్నమాట. ముక్కలయిన బతుకులే ఈ రచనలు. ఇలాంటి బతుకుల్ని ఏరుకునేటప్పుడే, అక్కడ బకెట్లకొద్దీ ఏడుపువుంటుందని వెళ్ళలేదు.

నేనయితే ముందు నవ్వునే చూశాను. కాటికి కాళ్ళుచాసుకున్న ముసలి అవ్వ బోసినవ్వులోని మాయను చూశాను. అలా చూడగా చూడగా ఆమె నాకు మోనాలీసాలా కనిపించింది. ఆమె నవ్వులో దు:ఖం వుంది.

ప్రతీ బతుక్కీ ఒక శిల్పం వుంటుంది. అందుకే నాకు వేరే కథన శిల్పంతో పనిలేక పోయింది.

అప్పుడర్థమయ్యింది బతుకే కథ– అని. బతుకే సారం. బతుకే రూపం. ఒక పొడుపు కథో, ఒక ఎత్తిపొడుకు కథో, ఒక సామెతో, ఒక నానుడో, ఒక తిట్టో, ఒక వార్తో, ఒక నిందో– ఏదో ఒకటి చాలు. నా పాత్రల ప్రవేశానికి.

పక్షానికో బతుకుని 'కాలం' లో పెట్టాను. ఎంతటి దేశదిమ్మరి పాత్రలయినా బుద్ధిగా అమరి పోయాయి. వీటిని కాలమ్స్ అని పాత్రికేయ భాషలో కుదించనూ వచ్చు. కథలని సాహిత్యపరిభాషలో విస్తరించనూ వచ్చు. అచ్చోసి వదిలేస్తున్నా. మీ ఇష్టం.ఏ పేరయినా పెట్టుకోండి. నేనయితే వీటిని 'అనురాగ కథల'ని పిలుచుకుంటున్నాను.

**– రచయిత**

# కాల క్రమం


| | | |
|---|---|---|
| 1. | తోడు ప్రేమకొడుకు | 9 |
| 2. | 'సెంటు' మెంటు | 12 |
| 3. | నోటితో ఆలోచించాలి | 15 |
| 4. | పనివుంది–పాటలేదు | 18 |
| 5. | డివైడ్ అండ్ ఫూల్ | 21 |
| 6. | 'ఉద్యోగ' గ్రస్తులు | 24 |
| 7. | అనుభవానికి సిలబస్ కావాలి | 27 |
| 8. | కునుకు తియ్యని ఏనుగు | 31 |
| 9. | పిల్లి మీసాలు పులిరోషాలు | 35 |
| 10. | 'కుఱ్ఱ'తనం – 'ముఱ్ఱి'తనం | 38 |
| 11. | ఫాస్ట్'ఫుడ్స్' – ఫాస్ట్'వర్డ్స్' | 41 |
| 12. | పండుగలూ – 'భర్త'డేలూ | 44 |
| 13. | 'రాత'లు మారే రోజులు | 47 |
| 14. | సొంతజ్ఞాపకం కొంత మరచి | 50 |
| 15. | పడిఏడ్వటం – దు:ఖం కాదు | 53 |
| 16. | కానీ.. చెయ్యదు హాని...! | 56 |
| 17. | నీళ్ళు నమిలే నిజాయితీ | 59 |
| 18. | అవినీతికి 'హో!' మోదం | 62 |
| 19. | 'భూత' నాయకుడు | 65 |
| 20. | యథా ప్రజా తథా రాజా | 68 |
| 21. | స్టేటస్ సింబల్ | 70 |
| 22. | పెద్ద మనుషులందు పిల్ల మనుషులు వేరు | 73 |
| 23. | 'కీర్తి'శేషులు | 76 |
| 24. | 'బిత్తర' కుమారులు | 80 |

| | | |
|---|---|---|
| 25. | పుట్టు జ్ఞాని | 83 |
| 26. | 'వేలం వెర్రెంటైన్స్' డే | 87 |
| 27. | ఇల్లంటే 'హోమ్' కాదు | 90 |
| 28. | పాఠం ఒక్కటే – బోధనలు రెండు | 93 |
| 29. | 'భయమ్ము' నిశ్చయమ్మురా! | 96 |
| 30. | 'వంటరి' మగడు | 99 |
| 31. | ఆమె ఎవరు? | 102 |
| 32. | 'అమానవ' నైజం | 105 |
| 33. | హృదయమొక్కటే – 'స్పేర్' లేదు | 108 |
| 34. | శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్నలు | 111 |
| 35. | 'దప్పు' చిప్పుగా..! | 115 |
| 36. | దానంలో దరిద్రం | 118 |
| 37. | అత్యాశా భంగం | 122 |
| 38. | అనాగరి 'కథ'! | 126 |
| 39. | 'గురు' వింద | 129 |
| 40. | బోసి నవ్వుల సాయింత్రం | 133 |
| 41. | 'అఆ' లే – ఆఖరి అక్షరాలు | 136 |
| 42. | చచ్చినట్టు బతకాలి | 140 |
| 43. | మాటే మారణాయుధం | 144 |
| 44. | 'అర' మనిషి | 148 |
| 45. | మాయా బజార్ | 151 |
| 46. | నాన్‌స్టాప్ షేవింగ్ | 155 |
| 47. | కాగితపు పులులు | 159 |
| 48. | 'ఆమె – యామ్యా!' | 162 |
| 49. | 'తెలుగు తక్కువ వాళ్ళు | 166 |
| 50. | అంగడిలో భ్రమలు | 169 |
| 51. | యుగ 'ధర'మం | 173 |
| 52. | ఫెమినిజం కాదు – 'పెనిమిటి'జం | 176 |
| 53. | నిశ్శబ్ద కాలుష్యం | 179 |

| | | |
|---|---|---|
| 54. | వెన్నుతట్టు విద్య | 182 |
| 55. | నోరుండి మూసుకోవటమెలా..? | 185 |
| 56. | పదండి వెనక్కి! దూకండి ముందుకు | 189 |
| 57. | మోసగించే హక్కు | 192 |
| 58. | చెడుకు మంచి చెయ్యొద్దు | 195 |
| 59. | రా'బంధువు' | 199 |
| 60. | కలం గొప్పదా? 'కత్తెర' గొప్పదా? | 203 |
| 61. | కీర్తి ఉచితం | 206 |
| 62. | ఆలస్యం 'అప్పనం' విషం | 211 |
| 63. | పర 'పాత్ర' ప్రవేశం | 215 |
| 64. | అవినీతి చంద్రిక | 218 |
| 65. | మంచి దద్దమ్మలు కావాలి | 221 |
| 66. | విజయమో! వీర 'బిచ్చ'మో! | 224 |
| 67. | నటనలు చాలించరా | 228 |
| 68. | ఎరువు సొమ్మే పరువుకు బాట | 232 |
| 69. | టీ కప్పులో ప్రేమ | 236 |
| 70. | వర్తమానమే జీవితం | 240 |
| 71. | సహనమూ వీరోచితమే | 244 |
| 72. | చెడ్డవాడికన్నా చెడ్డవాడు | 249 |
| 73. | మా 'చెడ్డ' వ్యసనం | 253 |

మూఢనమ్మకం- అయితే కావచ్చు కానీ అదొక తోడు నమ్మకం. 'రాచ పీనుగ తోడు లేకుండా పోదు'- అని అనుకునే వారు.

చావు మాట-అలా వుంచండి 'పెళ్ళి నిండా తోడులే కదా'!

తోడి పెళ్ళి కొడుకూ, తోడి పెళ్ళి కూతురూ, తోడల్లుడూ, తోడి కోడలూ...!

# తోడు ప్రేమ కొడుకు

నగరంలోని వరసలే వేరు. ఇక్కడ ఏ ఇద్దరు కలిసినా 'జంట' కాలేరు. మహా అయితే 'జంటరు'లు అవుతారు. 'జంటరి' అన్నమాట తమాషాగా వుంది కదూ! ఇది ఏకవచనమూ కాదు. బహువచనమూ కాదు. ఒంటెత్తు వచనం! ఇది పల్లెటూరి వాళ్ళకి అర్థం కాదు. ఇది కేవలం-నగర వ్యాకరణం.

ఒక వీధిలో ఎవరైనా చనిపోతే-శవానికి అంత్యక్రియలు జరిగేవరకూ, ఆ వీధిలో పొయ్యి వెలిగించరు. ఇది పల్లెటూరి 'చాదస్తం'!

కానీ, ఒకే అపార్ట్‌మెంట్‌లో ఒకపక్క శవం లేస్తే, ఇంకోపక్క బర్త్‌డే పార్టీ జరుగుతుంది. అంతా ఒక కప్పు కిందే!

ఇదేం మెంటాలిటీ? 'అపార్ట్‌మెంటాలిటీ'!

అమ్మతోడు! నేను నగరం వచ్చాక 'తోడు' అన్నమాటే వినలేదు. ఎంతతేడా?

నగరంలో పెరుగు గడ్డకడుతుంది. పల్లెలో తోడుకుంటుంది. రాత్రిపూట పాలలో వేసే 'మజ్జిగ చుక్క'ని అమ్మ'తోడుచుక్క' అనేది.

నాకు ఊహ తెలిసి. తోడు లేకుండా ఏ పనీ చెయ్యలేదు. తలమాసినా సరే పక్కవాడి తలమాసే వరకూ ఎదురుచూసే వాడిని. కారణం- క్షవరానికి తోడుంటాడని.

బాత్‌రూమ్‌లో అద్దం ముందు- ఎవరి ఇకిలింపులు వారే తిలకిస్తూ పళ్ళు తోముకునే ఒంటెత్తు బ్రష్షింగులు కూడా తెలియవు.

మాదంతా 'మొబైల్ బ్రషింగు'. ఇంగ్లీషు లాంటి సంస్కృతంలో చెప్పాలంటే -సామూహిక దంతధావనం. వేపపుల్ల నోట్లో పెట్టుకుని వీధిలో అందర్నీ పలకరించుకుంటూ-పొద్దెరగని

పొరసంబంధాలు పెట్టుకునే వాళ్ళం.

ఇక స్నానమంటారా? మాదంతా 'షవర్ కమ్ టబ్'బాత్. పంటకాలవే పింగాణీ టబ్. ఒకళ్ళ మీద ఒకళ్ళు నీళ్ళు చిమ్ముకుంటే అదే షవరు. (కొందరు బురద కూడా చిమ్ముకునే వారు. వాళ్ళు తర్వాత రాజకీయ నాయకులుగా రాణించారనుకోండి. అది వేరే విషయం) మా వయసు మాకు తెలిసే వరకూ, పదిమందిలో వున్నా 'ఫ్రెంచి బాతే! గట్టుమీద వస్త్రాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసే వాళ్ళంలెండి.

పండగలొస్తే ఇళ్ళ దగ్గర స్నానం! అమ్మ నలుగు పెట్టి, తలంటుతాననేది.

పక్కింటి రాంపండుగాడికి కూడా నాతో పాటు ఆ 'శిక్ష' విధిస్తానంటేనే కాని ఒప్పుకునేవాణ్ణి కాను.

అక్కడ తోడంటే తోడే. నాకు బాగా గుర్తు. పేరు చివర 'రాజు' ఉన్నవాళ్ళు ఎవరు కాలం చేసినా- అందరమూ ఉత్కంఠతో ఎదురు చూసేవాళ్ళం మరో 'మూడు వికెట్ల' కోసం. కారణం మరేమీ కాదు. ఒక్క రాజుగారు 'బకెట్ తన్నితే'-ముగ్గురు తన్నాల్సిందేనని నమ్మకం.

మూఢనమ్మకం- అయితే కావచ్చు కానీ అదొక తోడు నమ్మకం. 'రాచ పీనుగ తోడు లేకుండా పోదు'- అని అనుకునే వారు.

చావు మాట-అలా వుంచండి 'పెళ్ళి నిండా తోడులే కదా'!

తోడి పెళ్ళి కొడుకూ, తోడి పెళ్ళి కూతురూ, తోడల్లుడూ, తోడి కోడలూ...!

తోడి పెళ్ళి కొడుకు అంటే జ్ఞాపకం వచ్చింది 'తోడి పెళ్ళి కొడుకు' లాగానే-ఒకసారి 'తోడి ప్రేమ కొడుకు' వేషం కట్టాను.

మా రాంపండు ఒకసారి ప్రేమలో పడ్డాడు. హీరోయిన్ ప్రెసిడెంటుగారి అమ్మాయి. ఊరూ, పేరూతో పాటు- నోరున్న అమ్మాయి.

అప్పటికి మగవాళ్ళు మాత్రమే 'పేటెంటు హక్కు' పొందివున్న తిట్లను సైతం ఆమె ప్రయోగించేది.

అక్కడికి రాంపండుగాడితో అన్నాను కూడా- "చూస్తూ చూస్తూ మైక్‌సెట్టుని ప్రేమించావేమిటి?" అని. వాడు పొరపాటు తెలుసుకున్నాడు. కానీ ఏంచేస్తాడు? అప్పటికే ప్రేమించేశాడు. సౌందర్యమే చూసుకున్నాడు కాని, స్వరం చూసుకోలేదు. ప్రేమలో పడ్డ రాంపండు గాడు ప్రేమలేఖ ఒకటి ఒరగబెట్టాడు. వాడి చేతిరాత చూస్తే-పికాసో మనమరాలు- తప్ప మరెవ్వరూ ప్రేమించరు. అంతా పోస్ట్ మోడ్రన్ పెయింటింగ్‌లాగా వుంటుంది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే-తెల్లటి కాగితం మీద బాతుపిల్ల బురద కాళ్ళతో నడిచినట్లుంది!

ప్రెసిడెంటు గారి అమ్మాయికీ, పికాసో మనమరాలికీ ఉండే తేడాను వాడికి అర్థం అయ్యేట్లు చెప్పాను. నన్ను రాయమన్నాడు.

వాడు చెప్పింది, చెప్పినట్లు రాశాను. వాడి సంతకంతో సహా. నూరు ఫోర్జరీలు చేసయినా

ఒక్క ప్రేమ కుదర్చాలన్నది–నా ఫిలాసఫీ.

పోస్ట్‌మెన్‌ని కూడా నేనే అయ్యాను. రెండు చెవుల్లో రెండు కిలోల దూది పెట్టుకొని వెళ్ళి ప్రేమలేఖ ప్రెసిడెంటుగారి అమ్మాయికి ఇచ్చాను.

నా అంచనా తారుమారు అయ్యింది. ఆమె నోటితో మాట్లాడలేదు. చేత్తో మాట్లాడింది. చెంపలు వాయగొట్టింది.

విషయం పొక్కిపోయి ప్రెసిడెంటుగారు పంచాయితీ పెట్టాడు. శిక్ష విధించాడు. మా రాంపడు గాడికి ప్రెసిడెంటు గారి అమ్మాయితో యావజ్జీవ కారాగార శిక్ష, నాకు మాత్రం చెంపదెబ్బలే మిగిలిపోయాయి.

"అన్నయ్యా! నా చేతులు పడిపోనూ! పసిపిల్లాడిలాంటి మిమ్మల్ని కొట్టాను" అని గత ఇరవయ్యేళ్ళుగా అంటూనే ఉంటుంది రాంపండు గాడి ఆవిడ.

వాడు పెల్లెటూళ్ళో వుంటూ ప్రతీనెలా ఏదో ఒక శుభకార్యం పేరుమీద పిలుస్తుంటాడు. వాడి కొడుకు పుట్టువెంట్రుకలు తీయటం దగ్గర్నుంచి ఎల్‌కెజీలోకెళ్ళటం వరకూ నేనే వెళ్ళాలి.

చిత్రం చెప్పమంటారా! నా బంధువులంతా నగరంలోనే ఉన్నారు. పెళ్ళిళ్ళప్పుడు జరిగే 'రిసెషన్ల'కి గిఫ్టులతో రమ్మని తప్ప, వేరే ఏ సందర్భంలోనూ నా ప్రాభవాన్ని గుర్తించరు.

మహానగరంలో ఒక్క రాంపండునయినా సృష్టించుకోవాలని ఎప్పటినుంచో తాపత్రయపడుతున్నాను.

స్నేహం పేరుమీద–టివీ, స్కూటర్, పదివేల క్యాషూ పోగొట్టుకున్నాను. కానీ స్నేహం కుదరలేదు.

ఆ తర్వాత తెలుసుకున్నాను. ఇక్కడ–ఏ ఇద్దరూ 'తోడు' కాలేరు. కడకు భార్యభర్తలు కూడా.

అలా కాకపోతే–ఇంత తరచుగా వంటిళ్ళల్లో గ్యాస్‌స్టౌలు పేలేవి కావు. ఈ ప్రమాదాల్లో అత్తలూ, ఆడపడుచులూ క్షేమంగా వుండి, కేవలం కోడళ్ళు మాత్రమే చనిపోయేవారు కాదు.

ఈ మధ్యనే కొత్త విషయం తెలుసుకున్నాను. నగరంలో పేగుబంధం కూడా తోడు కాలేకపోతుందని. కన్న కూతుళ్ళను తండ్రే చంపటం, కన్నతల్లే కడతేర్చటం–నగరంలో ఆశ్చర్యపోయే అంశాలు కాదు.

ఈ స్థితిలో రాంపండు ఒక ఉత్తరం రాశాడు. నేను నీ కోసం నగరమొచ్చి సెటిల్ అవుతానని! అపార్ట్‌మెంట్ కూడా చూడమన్నాడు.

నా ఊరి మర్రి చెట్టును తెచ్చి కుండీలో పెట్టుకుంటానా!?

"నీకు తెలుసు కదా! దానికి సాంప్రదాయాలు ఎక్కువ. నలుగురి కంట్లో పడటం ఇష్టం ఉండదు" అన్నాడు. ఆ మాటకి నేనూ, మా ఆవిడ అవాక్కయ్యాం.

"చక్కగా ఆలూమగలు కలిసి పొలం పనులు చేసుకున్న వీళ్ళకి కొత్తగా ఈ ఘోషా ఏమిటబ్బా?" అనుకున్నాం.

# 'సెంటు'మెంటు!

మా అప్పలకొండకి హఠాత్తుగా తన పుట్టినరోజు గుర్తుకొచ్చింది. అంటే పెద్దమనిషి అయ్యాడన్నమాట. చాలా మంది సినిమా వాళ్ళకి కూడా ఇలాగే తమ పుట్టిన రోజులు గుర్తుకు వస్తుంటాయి. పెద్ద హడావిడి చేస్తారు. కేకులు కోస్తారు. ఆసుపత్రుల్లో ఆపిల్ కాయలు, ఆనక పార్టీల్లో సీమసారాకాయలూ పంచుతారు. అయితేనేం? అభిమానులు బహుమతుల్ని దంచుతారు. ఇందు కోసమే కాబోలు కొందరు మహానటులు ఏడాదికి రెండుసార్లు పుడతారు.

మా అప్పలకొండ మాత్రం ముప్ఫైఏళ్ళు దాటిన తరువాత మొదటిసారిగా పుట్టాడు. వాడి పుట్టినరోజును పండుగగా జరుపుకోవడం ఇదే మొదటిసారి. కారణం వాడు ఉద్యోగం నిమిత్తం రెండేళ్ళు దుబాయిలో ఉండిరావడం.

కేకును కోస్తానంటాడు. ఆహ్వాన పత్రిక కూడా అచ్చువేయించాడు. వాడే వచ్చి స్వయంగా పిలిచాడు కాబట్టి సరిపోయింది. లేకపోతే పేరు చూసి, ఎవరో ఉత్తరాది మిత్రుడనుకునేవాణ్ణి. "ఇట్లు మీ- కె. అప్పల్" అని రాసుకున్నాడు. నాకు తెలిసి అప్పలకొండ పుట్టిన రోజు వాడికే తెలియదు. స్కూల్లో వేసినది నిజమైన పుట్టినతేదీ కాదు. "ఓ అల్లప్పుడు యుద్ధంవొచ్చింది చూడండి, అప్పుడు పుట్టాడు ఈడు" అని వాళ్ళ నాన్న చెబితే, స్కూలు మాస్టారు కాస్సేపు శూన్యంలోకి చూసి "చైనా యుద్ధమా, పాకిస్తాన్ యుద్ధమా! ఎందుకైనా మంచిది నాలుగేళ్ళు తగ్గించి వేస్తాను" అని ఔదార్యంతో అప్పలకొండ వయస్సు మీద డిస్కౌంట్ ప్రకటించారు.

దుబాయి వెళ్ళొచ్చాక అప్పలకొండ గుడిసె తీసి డాబా వేశాడు. నూరు గుడిసెల మధ్య ఒక డాబా- 'ఈఫిల్ టవర్'లా ఉంది.

అప్పలకొండకి ఆరో తరగతి చదివే నాటికే పెళ్ళి చేసేశారు. ఇంకా చదువెందుకని, వాడూ వాళ్ళ ఆవిడా చెట్టాపట్టాలు వేసుకుని పొలం పనులకు వెళ్ళారు. వాళ్ళ 'పంట' వెంటనే పండి ఒక అబ్బాయీ, అమ్మాయీ.

ఎప్పుడూ సైకిల్ మీదే వచ్చేవాడు. మా ఇంటి ముందుకొచ్చి పెద్ద పెద్ద కేకలు పెడుతుంటే నేను వెళ్ళి సైకిల్ పట్టుకునేవాణ్ణి. అప్పుడు వాడు దిగేవాడు. వాడి సైకిల్‌కి అన్నీ ఉండేవి. ఒక్క బ్రేకులు తప్ప.

అలాంటి అప్పలకొండ హీరోహోండా మీద వచ్చి తనంతట తాను దిగి నాకు ఆహ్వానం ఇస్తే- ఎంత ముచ్చటయ్యిందో! పైగా నాకు దుబాయి నుంచి తెచ్చిన సెంటు సీసా కూడా ఇచ్చాడు.

ఇదంతా చూసిన మా ఆవిడకి హఠాత్తుగా నా అసమర్థత గుర్తుకొచ్చింది. "మీరు లేకుండా ఒక్క రోజు కూడా ఉండలేను" అని ప్రతి రోజూ అనే మా ఆవిడ, "మీరు కూడా ఒక ఏడాది పాటు దుబాయిలో ఉండి రాకూడదూ?" అని మాట మార్చింది.

మా ఆవిడకి నా భవిష్యత్తు మీద అంత ఆశ ఉంటే, ఆమె భవిష్యత్తు మీద నాకు ఆశ ఉండదూ...?

''ఒక్క సెంటు సీసాకే మాట మార్చగలిగిన మా ఆవిడను ఎన్నికల్లో ఎందుకు నిలబెట్టకూడదూ...?" అనిపించింది. ఆవిడ 'సెంటు'మెంటును కాస్సేపు పక్కన పెట్టి, అప్పలకొండ 'పుట్టినరోజు' పండగకి వెళ్ళాం.

కొవ్వొత్తుల్ని ఆర్పివేసి, క్యాబేజీని తరిగినట్టు కేకుని తరిగి పారేశాడు. కేకు ముక్కల్ని, కూతురికీ, కొడుక్కి పెట్టాడు. నన్ను కూడా పిలిచి నాకూ పెట్టాడు. అందరూ చప్పట్లు కొట్టారు.

"మా చెల్లాయి నోరు తీపి చెయ్యవా?" అని అడిగాను వాళ్ళ ఆవిడను ఉద్దేశించి. ఆమె తలుపుచాటు నుంచే వరండాలో జరుగుతున్న సన్నివేశాన్ని చూస్తోంది.

"నీకు తెలుసు కదా! దానికి సాంప్రదాయాలు ఎక్కువ. నలుగురి కంట్లో పడటం ఇష్టం ఉండదు" అన్నాడు. ఆ మాటకి నేనూ, మా ఆవిడ అవాక్కయ్యాం.

"చక్కగా ఆలూమగలు కలిసి పొలం పనులు చేసుకున్న వీళ్ళకి కొత్తగా ఈ ఘోషా ఏమిటబ్బా?" అనుకున్నాం. అందరూ వెళ్ళిపోయాక నన్నూ, మా ఆవిడనీ ఇంటి లోపలికి తీసుకువెళ్ళి- వాళ్ళ అమ్మాయి పెళ్ళి గురించి మాట్లాడాడు. "దీనికి మంచి సంబంధం చూడు" అన్నాడు.

'అప్పుడే పెళ్ళెందుకు?' అన్నాను.

'ప్రేమలో పడిందిలే'.

"ఎవరితో?"

"నా మేనల్లుడు కిష్టిగాడితో."

"మరింకేం? చేసెయ్యొచ్చు కదా!" అన్నాను.

"చేస్తానన్నా, లక్ష రూపాయల కట్నం కూడా ఇస్తానన్నా."

"మరేమన్నాడు?"

"నాకు లేదేంటీ ఎదవ డబ్బా! నీ పిల్లనియ్యి చాలు" అన్నాడు.

"ఇంకేం మరి! కట్నం ఖర్చు కూడా తప్పిందిగా!" తేల్చిపారేశాను.

"కట్నం లేకుండా పెళ్ళి చెయ్యటానికి– నేనేమన్నా అడుక్కు తింటున్నానా?" అప్పలకొండ ఆవేశంగా అన్నాడు.

నాకు తెలిసి అప్పలకొండ వాళ్ళ కుటుంబాల్లో ఇటువంటి వరకట్నపు గొడవలేమీ లేవు. నచ్చితే చాలు. పెళ్ళిళ్ళు చేసేసుకుంటారు.

కానీ అప్పలకొండకి– బర్త్‌డే కేక్ లాగా, భార్యకి ఘోషా లాగా– వరకట్నం ఒక స్టేటస్ సింబల్ అయిపోయింది.

అల్లుడేమో కట్నం తీసుకోనంటున్నాడు. ఇవ్వకుండా పెళ్ళి చేస్తే తన 'లెవెల్' యేంగానూ! అని, అప్పలకొండ ఫీలింగు.

నేనూ, మా ఆవిడా కలిసి– ఎలాగోలా అప్పలకొండ మేనల్లుణ్ణి కట్నం తీసుకునేలా ఒప్పించి పెళ్ళి జరిపించేశాం.

అప్పలకొండ ఇంకా రెండు రోజుల్లో బయలుదేరాలి. ఈ లోగా గల్ఫ్‌లో గొడవల్తో అతడి వీసా రద్దయ్యింది.

అప్పలకొండ గాలి తీసిన బుడగలా అయిపోయాడు. హీరోహోండా అమ్మేశాడు.

ఒకరోజు పాత అప్పలకొండలా సైకిల్ మీద వాళ్ళ ఆవిడను ఎక్కించుకొని వచ్చి ఎప్పటిలాగే మా ఇంటి ముందు కేకలు పెట్టాడు. నేనూ, మా ఆవిడ ఇద్దరమూ వెళ్ళి పట్టుకుంటే సైకిల్ దిగాడు.

"డాబా అమ్మకానికి పెట్టా!" కబుర్ల మధ్యలో చెప్పాడు.

"గల్ఫ్‌లో నువ్వు పోగొట్టుకున్న ఉద్యోగం పేరేమిటి?" అనడిగా.

"కార్లు కడగడం" అన్నాడు.

మా ఆవిడ 'సెంటు'మెంటు వొదిలిపోయింది.

"సరేలే! నీ డాబా వేరేవాళ్ళు కొనడమెందుకు? నేనే కొంటాను" అని చెప్పి లక్ష రూపాయలు చేతిలో పెట్టాను. దాంతో– చిన్న కోళ్ళ ఫారం ప్రారంభించారు. ఆ లక్ష వాళ్ళ మేనల్లుడిచ్చిందే.

'గరీబీ హఠావో'(పేదరికమా పారిపో!) అన్న మాటని మా అప్పలకొండ తిరగేసి అర్థం చేసుకున్నాడు. 'గరీబోం హఠావో'(పేదలారా పారిపోండి) అనుకున్నాడు.

పుత్తడి అమ్మినా డబ్బు వస్తుంది. నెత్తురు అమ్ముకున్నా డబ్బు వస్తుంది.

డబ్బుతో దక్కే చిరు గౌరవానికి నెత్తురోడ్చాడు నా అప్పలకొండ!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2299**

* * *